రంగారెడ్డి

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229

పేజీలు : 08 వెల : 04/-

ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 45, ఎడిటర్ : పోలగోని రాజేష్, ఆదివారం 06-4-2025




# గచ్చీబౌలి భూములుపై దుష్ప్రచారం



- కావాలనే ఫేక్ వీడియోల సృష్టి
- అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి


**హైదరాబాద్,ఏప్రిల్5:** హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు.
అప్పడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది.

అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మిర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్

మిగతా 2లో

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

- మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు.
ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది



# అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

- ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్5:** తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి

మిగతా 2లో

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం



- పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్5:** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు

మిగతా 2లో

# ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో బీ-2 బాంబర్‌ను మోహరించిన అమెరికా



**న్యూఢిల్లీ,ఏప్రిల్5:** గుట్టుచప్పుడు కాకుండా అమెరికా మాత్రం తన సైనిక కదలికల్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. హిందూ మహాసముద్రం, ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో.. బీ2 బాంబర్‌ను మోహరించింది. అతిపెద్ద సంఖ్యలో బీ2 బాంబర్లను హిందూ మహా సముద్రంలో మోహరించేందుకు పెంటగాన్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో డీగో గార్సియా దీవిలో ఉన్న మిలిటరీ బేస్‌కు ఆరు బీ2 బాంబర్ విమానాలను మోహరించారు. ప్లానెట్ ల్యాబ్స్ శాటిలైట్ చిత్రాల ఆధారంగా వాటిని కన్ఫర్మ్ చేశారు. ఇంకా అక్కడ ఉన్న షెల్టర్లు, హ్యాంగర్లలో ఏమైనా బాంబర్లు ఉండి ఉంటాయని అంచనా వేస్తున్నారు. అమెరికా వద్ద మొత్తం 20 బీ2 స్టీల్త్ బాంబర్ల ఉన్నాయి. అత్యంత అత్యాధునిక మిలిటరీ విమానాల్లో ఆరింటిని ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో మోహరించారు. అంటే తమ వద్ద ఉన్న ఫ్లీట్‌లో 30 శాతం అక్కడే ఉన్నట్లు స్పష్టం అవుతోంది. దీంట్లో చాలా వ్యూహాత్మక ఎత్తుగడలు ఉన్నట్లు భావిస్తున్నారు. బీ2 బాంబర్లతో పాటు యుద్ధ విమానాలను మోసుకెళ్లే నౌకలను ఇండోపసిఫిక్ ప్రాంతంలో మోహరిస్తు న్నారు. రెండు యుద్ధ

మిగతా 2లో



# వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:** వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్త్రవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం

మిగతా 2లో

# శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

- నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు
- నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం



**న్యూఢిల్లీ,ఏప్రిల్5:** శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. అంతేకాదు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. సూర్య కిరణాలు

మిగతా 2లో

# మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ



2లో

# నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

- సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు



**భద్రాచలం,ఏప్రిల్5:** ఈ నెల 6న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్సవానికి ప్రముఖులు హాజరువుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరుడ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం

మిగతా 2లో

# గచ్చీబౌలి భూములపై దుష్ప్రచారం

చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది.
అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.
వివాదాస్పదమైన హైదరాబాద్లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.
ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయ ంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు. : రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు.
ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరారయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌పో2025'కు సీఎం రేవంత్ హాజరుకానున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సీఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ-కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.
దాదాపు ఎనిమిది రోజుల పాటు- సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సీఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా -టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు.
కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది.
ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

# అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నా యని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నా యన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్ర అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విభేదాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

# మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

**- వక్ఫ్ చట్టం సందర్భంగా నోరుమెదపని రాహుల్ - సభకు ఎందుకు రాలేదో ప్రియాంక చెప్పాలి - బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు**

**హైదరాబాద్,ఏప్రిల్ 5:** దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు.
రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూడీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణ మన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తననుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు- వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు.
మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

# హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

**- సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ**

**- విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు**

**హైదరాబాద్,ఏప్రిల్ 5:** హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి దుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి.
వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ-సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ-సమావేశాలు ముగిశాయి. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# మహిళల స్టాళ్లను పరిశీలించిన సిఎం చంద్రబాబు

**- మహిళా పథకాలతో ఉన్నతంగా ఎదగాలని సూచన**

**- బాలికల వసతి గృహం సదర్శించి విద్యార్థులతో ముచ్చట్లు**

**అమరావతి,ఏప్రిల్5 :** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో -ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ -ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. ఇకపోతే ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు.
వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

**ఆయన జీవితం అందరికీ ఆదర్శనం : చంద్రబాబునాయుడు**

అమరావతి, ఏప్రిల్5 సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్రాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని తెలిపారు.

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందు కొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టు బడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక నవమి రోజు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఓ పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కనిపిస్తుంది. మూడున్నర నిమిషాల పాటు కనిపించే ఈ సూర్యకిరణాల తిలకం 58 మిల్లీ మీటర్ల పరిమాణంతో ఉంటుంది. ఇందులో రెండు నిమిషాలు పూర్తి స్థాయిలో తిలకంగా కనిపిస్తుంది.

# వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో బీ-2 బాంబర్‌ను మోహరించిన అమెరికా

నౌకలను హిందూ మహాసముద్రంలోకి, ఒకటి దక్షిణ చైనా సీ వద్దకు తీసుకెళ్తున్నారు. యూఎస్ఎస్ కార్ల్ విన్సన్.. మిడిల్ ఈస్ట్‌కు వెళ్తోంది, ఇక యూఎస్ఎస్ హ్యార్ ఎస్ ట్రూమన్.. ఆరేబియా సముద్రం నుంచి ఆపరేట్ చేస్తుంది. ఇక మూడవ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ నిమిట్జ్..దక్షిణ చైనా సముద్రం దిశగా వెళ్లేందుకు పెంటగాన్ ప్లాన్ చేసింది. అకస్మాత్తుగా యుద్ధ నౌకలను ఎందుకు మోహరిస్తుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హిందూ మహాసముద్ర ప్రాంతంలో రక్షణ వ్యవస్థ బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టినట్లు పెంటగాన్ తెలిపింది. యమెన్‌లోని హౌతీ మిలిటెంట్లను టార్గెట్ చేసే ఉద్దేశంతో బీ2 బాంబర్లను అమెరికా మోహరించినట్లు అనుమానిస్తున్నారు. అయితే ఒక్కొక్క బాంబర్ విమానం సుమారు 40 వేల పౌండ్ల సామర్థ్యం ఉండే పేలోడ్‌ను మోసుకెళ్లగలవు. అయితే యెమెన్ మిలిటెంట్లను తుది ముట్టించేందుకు ఆ బాంబర్లు చాలా ఎక్కువవుతాయని రక్షణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

గరుడ ధ్వజాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని ధ్వజస్తంభంపై ఎగరేస్తారు.శుక్రవారం) అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు కార్యక్రమం జరుగునుంది. 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారంభం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించారు. కాగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.
ఇకపోతే ఏటా ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. సిఎం రేవంత్ రెడ్డి వస్తాడా లేక మంత్రులు తుమ్మల, పొంగులేటిలు సమర్పిస్తారా అన్నది సస్పష్టత రావాల్సి ఉంది. యావత్ భారతదేశంతో పాటు తెలుగురాష్ట్రాల్లో నవమి వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ప్రతి ఇల్లు, వీధి, వాడ, పట్టణం, నగరం... శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణలో భద్రాచలం, ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట ఆలయాల్లో జరిగే శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం అయ్యింది. పవిత్ర గోదావరి నదితీరంలోని భద్రాద్రిలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది.
తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి దేవస్థానంలో ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది. పూర్ణిమ నాటి వరకు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలకు సంకేతంగా అటు దేవతలకు, ఇటు మానవులకు తెలిపే విధంగా ఈ ధ్వజారోహణ జరుపుతారు. అలాగే అష్టదిక్పాలకులు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే బేరిపూజ కార్యక్ర మాన్ని ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి జన్మదినం రోజైన శ్రీరామనవమి రోజు కల్యాణం నిర్వహించనున్నారు. రామయ్య కల్యాణం, మహాపట్టాభిషేకం కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మల్లారెడ్డిపల్లిలో సన్నబియ్యం పంపిణీ




**చింతపల్లి, సూర్యటుడే న్యూస్‌ప్రతినిధి ఏప్రిల్5** చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ చౌక ధరల దుకాణం నెంబర్ 2356028 లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిస్టాత్మాకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు గ్రామ పెద్దలు, సీనియర్ పార్టీ కార్యకర్తలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గోపాల్ రెడ్డి,ఎరుకుల కృష్ణయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొట్టం కొండల్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కాటెపాక సతీష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, రేషన్ డీలర్లు మండల అధ్యక్షులు పంబలి వెంకటయ్య, నల్లవెల్లి శ్రీను,శిరసన గండ్ల యాదయ్య,బొల్లెద్దు , కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సన్న బియ్యం పంపిణీ



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5** దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ సూచన మేరకు చింతపల్లి మండలంలోని దేన్యతండా రేషన్ షాపు లబ్ధిదారులకు శనివారం సన్న బియ్యంను ప్రారంభించిన దేన్యతండ గ్రామ పెద్దలు. సన్న బియ్యం పంపిణీతో తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ చంద్రశేఖర్, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, హరి నాయక్, రామావత్ పంతు నాయక్, డైరెక్టర్ రామవత్ హనుమాన్ నాయక్, ఆర్ మోత్యా నాయక్, రమావత్ బగ్గు నాయక్, మాంత్య నాయక్, రాము, గోపి నాయక్, నగేష్, భాషనాయక్, పాండు, రాము నాయక్, ధవరాజ్, రామావత్ తుల్జా నాయక్, పాపా నాయక్ ముఖ్యులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి లారీ బోల్తా..?





**షాద్ నగర్ -టు- కొత్తపేట మార్గ మధ్యలో..షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి** (ఏప్రిల్ 5):కేశంపేట్ మండల పరిధిలో ని అల్వాల-తులవాని గడ్డ గ్రామాల శివారులో యూరియా బస్తాల లోడ్ తో వెళుతున్న లారీ బోల్తా పడి ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన కేశంపేట మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం యూరియా లోడ్‌తో షాద్ నగర్ నుంచి కొత్తపేట వైపు వస్తున్న లారీ అల్వాల %-% తులవానిగడ్డ గ్రామాల శివారులో గల మూలమలుపు వద్ద అదుపు తప్పి లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పరిసర ప్రాంతంలో ఉన్న స్థానికులు క్షతగాత్రుడిని108 సహాయంతో షాద్‌నగర్ కమ్యూనిటీ దవాఖానకు తరలించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 5):**కేశంపేట్ మండల పరి ధిలోని నిడుదవెల్లి గ్రామంలోని వాగులో ఇసుక రాత్రి వేళలో తరలిస్తుండగా పెట్రోలింగ్ లో ఉన్న పోలీస్ లు పసిగట్టి పట్టుకున్నా సంఘటన, ప్రతిరోజు పోలీసులు గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా శనివారం తెల్లవారుజామున నిడదవెల్లి గ్రామం నుండి శ్యామ్ రావు తండా కు వెళ్లే దారిలో ఇసుక నింపుకున్న ట్రాక్టర్ వెళుతుండగా ట్రాక్టర్ ను పట్టుకొని డ్రైవర్ ను విచారించగా ఏమైనా అధికారుల అనుమతులు ఉన్నాయా అని ఆరా తీయగా ఎలాంటి అనుమతులు లేవు ఇసుకను అమ్ముకోవడానికి తీసుకు వెళుతున్నాను అని డ్రైవర్ తెలుపగా ట్రాక్టర్, మరియు డ్రైవర్ ను కేశంపేట పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దేశానికి బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం.

### తహాశ్ధీలార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్

**మెట్రో న్యూస్, (ఏప్రిల్ 05) మునగాల:**భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల కార్యాలయాలలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం తాహాశ్ధీలార్ వలిగొండ ఆంజనేయులు ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్ అన్నారు.అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.



సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, పంచాయతీ రాజ్ ఏఈ వసంత, మండల పరిషత్,తాహాశ్ధీలార్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా రైతులకు అండగా ఉంటాం

- -ఫార్మా రైతులకు అండగా ఉంటాం
- -సిపిఎం నాయకులు పీ అంజయ్య
- -బలవంతంగా కంచె పనులు
- -రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్
- -రైతులను అరెస్టులు చేయడం దుర్మార్గం
- -మేడిపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 05):. ఫార్మా రైతులకు సిపిఎం అండగా ఉంటుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీ అంజయ్య అన్నారు. శనివారం మండల పరిధిలో మేడిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు, మాట మార్చడం సరి అయింది కాదని వారి హెచ్చరించారు. పోలీస్ బలగాలతో ఫార్మా చుట్టూ కంచె వేయడం వారు తప్పుపట్టారు. ప్రభుత్వ భూమికి ఎకరానికి 121 గజం ఇంటి స్థలం ఏమైందని ప్రశ్నించారు. సర్టిఫికెట్లు ఇచ్చి ఇప్పటికి స్థలం చూపకుండా కంచ ఎలా వేస్తారు అని ప్రశ్నించారు. ప్రభుత్వంపై రైతుల తిరగబడడంతో వందలాది మంది పోలీసులను బందోబస్తు మధ్య భూ సర్వే చేసి కంచె వేయడం నిరసన వ్యక్తం చేయడం జరిగింది. బలవంతంగా భూసేకరణ ఆపేయాలని డిమాండ్ చేశారు. కోర్టు స్టే ఉన్న భూములను కంచి వేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఏ జంగయ్య, జాంగిర్, ఆలంపల్లి యాదయ్య, భూషణ్, పెంటయ్య, జి యాదయ్య, ఏ శ్రీకాంత్, రాజు, జై యాదయ్య, జి శ్రీకాంత్, ఎం యాదయ్య, ఏ యాదమ్మ, బి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం

**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 5):**ప్రజా ప్రభుత్వంలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కేశంపేట మండల పరిధిలోని పోమల్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కొనసాగుతుంది. గ్రామ అభివృద్ధి లో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను కేశంపేట మండల కాంగ్రెస్ నాయకులు పనులను పరిశీలించారు. మండల కేంద్రంలోని పోమలపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న 36 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన మండల నాయకులు.గ్రామంలో 36 ఇందిరమ్మ ఇండ్లకు 16 ఇండ్లు భిస్మెంట్ లెవెల్ మొదటి విడత పూర్తి చేసుకోవడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, స్థానిక ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ కు జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గత పదేండ్ల బి.ఆర్.ఎస్. పాలనలో కేశంపేట్ మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు, గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో మాయమాటలు చెప్పి,రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు ఆర్థిక సహాయం చేస్తుంది అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, సీనియర్ నాయకులు శ్రవణ్ రెడ్డి, పల్లె ఆనంద్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,



యూత్ కాంగ్రె అధ్యక్షులు రమేష్, ఓబీసీ సెల్ పెంటయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య,డిప్యూటీ సర్పంచ్ పర్వతాలు, రాములు, మల్లేష్, శ్రీశైలం, రాజేందర్ రెడ్డి, హరిశ్వర్ రెడ్డి, రాజేందర్, దిద్దెల ముత్యాలు బాలాజీ శ్రీశైలం మరియు గ్రామ నాయకులు చంద్ర రెడ్డి, చంద్రయ్య, కృష్ణయ్య, తిరుమలయ్య, చెన్నయ్య, సాయి, జంగయ్య, మల్లేష్, రగుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం

# బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.

**మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5** స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమనిసమాజంలో అసమానతలు రూపుమాపడానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శనివారం రోజున మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన మానవతావాది బాబూజీ అని కొనియాడారు. సామాజిక వివక్ష, అసమానతలు లేని ప్రజాస్వామ్య సమాజ నిర్మాణం కోసం ఆయన కృషి చేశారన్నారు. భారత స్వరాజ్య ఉద్యమంలోనూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జగ్జీవన్ రామ్ భారత దేశ నిర్మాణంలోస్ఫూర్తి వంతమైన సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల సహకారం సంఘం చైర్మన్ వెదిరే హనుమంతురెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, సహకారసంఘం డైరెక్టర్లు జెనిగే వెంకటేష్, రమేష్, మాజీ సర్పంచ్ చీమల జంగయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీలు ఎడమ




నరేందర్ రెడ్డి, పల్లాటి జయానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికిషన్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య, ఏర్పుల రాజు, లొంగారి మల్లేష్, మార సురేష్, కందకట్ల జైపాల్ రెడ్డి, బూరుగు ఐలేష్, రావుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, కసరమోని రాజేష్ యాదవ్, భరత్ రెడ్డి ,మంతని శివ యాదవ్, స్వామి నాయక్, పాండాల శ్రీనివాస్, ఆర్ల శ్రీకాంత్, రావుల నాగరాజు ,చీమల గణేష్ యాదవ్, గ్యార పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ మూర్తులను గుడిలోకి తరలింపు

## ఆలయ చైర్మన్ అంగిరేకుల గోపాల్



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5** శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల గ్రామంలో శనివారం శ్రీ వేణుగోపాల స్వామి మందిరం నుండి శ్రీ సీతారామాంజనేయ స్వామి గుడిలోకి ఉత్సవ విగ్రహ మూర్తులను ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్ కమిటీ సభ్యులు తరలించారు. ఈ సందర్భంగా చైర్మన్ అంగిరేకుల గోపాల్ మాట్లాడుతూ ఆదివారం (నేడు)ఉదయం 11:45 శ్రీ సీతారామచంద్ర మూర్తుల కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగగా వేద బ్రాహ్మణులచే పచ్చని తోరని కళ్యాణ మండపంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం దాతల సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవంతో పాటు జాతర రథోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశామన్నారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఇడుకుళ్ల రామ్మోహన్, సురిగి వెంకటయ్య, కడారి జంగయ్య, గ్యార ఉమా యాదయ్య, ఆలయ పురోహితులు వైద్యుల ప్రవీణ్ శర్మ, పోలేపల్లి నరేష్, గోవింద్ రాజు, ముడిగ మల్లేష్ యాదవ్,వెంకటయ్య, బాదేపల్లి నిరంజన్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీతో గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ నిధి ఏప్రిల్ 5** చింతపల్లి మండల పరిధిలోని తీదేడు, గోడకొండ్ల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న సన్న బియ్యాన్ని శనివారం చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డిలు నిరుపేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పిడిఎఫ్ రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం కట్టెదిటమైన చర్యలు చేపట్టి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం సన్న బియ్యం భోజనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఏ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని బ్రోకర్లకు ఇవ్వకుండా తమ కడుపులు నింపుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ అభివృద్ధి పథకాలను ఒకటొకటిగా ప్రతి ఒక్క నిరుపేదలకు అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతీ యువకుల కోసం రాజీవ్ యువ వికాస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి యువతకు లోన్లు మంజూరు చేసి నిరుద్యోగ యువతీ యువకులను ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందన్నారు. సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజాపాలనతో ముందుకు వెళు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణి పతి రమణారావు, దాసరి మారయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హనుమానాయక్, కొరివి గిరి, డీలర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ నిధి ఏప్రిల్ 5** చింతపల్లి మండల పరిధిలోని తీదేడు, గోడకొండ్ల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న సన్న బియ్యాన్ని శనివారం చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డిలు నిరుపేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పిడిఎఫ్ రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం కట్టెదిటమైన చర్యలు చేపట్టి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం సన్న బియ్యం భోజనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఏ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని బ్రోకర్లకు ఇవ్వకుండా తమ కడుపులు నింపుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ అభివృద్ధి పథకాలను ఒకటొకటిగా ప్రతి ఒక్క నిరుపేదలకు అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతీ యువకుల కోసం రాజీవ్ యువ వికాస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి యువతకు లోన్లు మంజూరు చేసి నిరుద్యోగ యువతీ యువకులను ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందన్నారు. సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజాపాలనతో ముందుకు వెళు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణి పతి రమణారావు, దాసరి మారయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హనుమానాయక్, కొరివి గిరి, డీలర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి ఇవ్వాలి

### ఇబ్రహీంపట్నం లక్ష్మీ నరసింహస్వామి దేవలయంలో మహిళా కాంగ్రెస్ నేతలప్రత్యేక పూజలు.

**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5**ఇబ్రహీంపట్నం.స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి వరించాలని ఇబ్రహీంపట్నంనియోజకవ ర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకుమాల కల్పన, ఇబ్రహీంపట్నం ఎ బ్లాక్ మహిళాకాంగ్రెస్ అధ్యక్షు రాలు దుసారి.లావణ్య బాల శివు డు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఇబ్రహీంప ట్నం లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మహిళా కాంగ్రెస్ పార్టీ నేతలు. ఈ సందర్భంగామాట్లా డుతూ అలుపెరగని గొప్ప నాయకుడు ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించే ఆపద్బాంధవుడు ప్రియతమా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారని అన్నారు. ఇలాంటి నాయకుడు మంత్రి అయితే ఇబ్రహీం పట్నం నియోజక వర్గం పూర్తి స్తాయిలో అభివృద్ధి కావటమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టా నం గుర్తించి మల్ రెడ్డి రంగారెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొర నాగరాణి, జ్యోతి, శ్రీ లేఖ,పల్లవి,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శాసన సభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ%ొ%..బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులన్నారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలన నిపుణుడు అయిన ఆయన, జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లుసింగల్ విండో చైర్మన్లు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులుకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎలిమినేడు గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.



**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 5** లిమినేడు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల అన్యోన్యమైన దంపత్యం, లక్ష్మణుని నిస్వార్థమైన సహకారం భరతుని నిష్కలంకమైన ప్రేమ హనుమంతుని అచంచలమైన భక్తి దశరథరాముల మధ్య కనిపించే తండ్రి కుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శమన్నారు. ఆ దివ్యమైన బంధాలు మీ జీవితంలోను ప్రతిఫలించాలని ఆకాంక్షిస్తూ శ్రీరాముని ఆశీస్సులు మీపై మీ కుటుంబ సభ్యుల పై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ కాంతులతో కళ

### ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కొత్తూరు సూర్య టుడే ( ఏప్రిల్ 5 )** విద్యుత్ కాంతులతో కొత్తూరు సుందరంగా ముస్తాబయింది. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో పాత జాతీయ రహదారి పునర్నిర్మాణం కింద ఏర్పాటు చేసిన బట్టర్ ఫ్లై నమూనాలో విద్యుత్ దీపాల వ్యవస్థను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్,మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, బాతుక దేవేందర్ యాదవ్, వీరమోని దేవేందర్ ముదిరాజ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తుంది. మున్సిపాలిటీలలో ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడిగా పనిచేస్తోంది అని అన్నారు.రహదారుల పునర్నిర్మాణం,శుభ్రత,రాత్రివేళలలో భద్రత వంటి అంశాల్లో దీపాల వ్యవస్థ కీలక పాత్ర పోషించనుంది అని తెలిపారు.పాత రహదారి ఆధునీకరణతో రాకపోకలకు గణనీయమైన సౌలభ్యం ఏర్పడుతుందని, దీని ద్వారా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అన్నారు.త్వరలో రైల్వే బ్రిడ్జిపై కూడా లైటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవి,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్ గౌడ్,కర్రోల్ల సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ జెనీగే జగన్,మ్యాదరి శ్రీను,ఎమ్మె సత్తయ్య,కమ్మరి జనార్దన్ చారి,యువ నాయకుడు నవీన్ చారి, బ్యాగరి యాదయ్య,చిలకమర్రి నరసింహ,గోవింద్ రెడ్డి,పాశం కృష్ణ,లింగారం సురేష్ గౌడ్,ఎర్రోళ్ల జగన్,గోవిందు నాయక్,విజయపాల్ రెడ్డి,జగన్ గౌడ్,హసేన్,రామకృష్ణ, నరసింహ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


## బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి




**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 5)**: షాద్ నగర్ పట్టణంలోబాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ ఆఫీస్ ఎదురుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్యలు ఘనంగా కులమాలలు వేసి మాట్లాడుతూ.. బాబు జగజీవన్ రామ్ 1908లో బీహార్ రాష్ట్రంలో షాబాద్ జిల్లాలో దళిత చర్మకారుల కుటుంబంలో జన్మించారని తెలిపారు. చిన్నప్పటి నుంచి కుల వివక్షత అంటరానితనం పై వ్యతిరేకంగా అనేక పోరాటాలు నడిపారు చర్మకారుల కుటుంబాలపై జరుగుతున్న అన్యాయాలపై అక్రమాలపై1935లొ పెద్ద ఎత్తున పోరాటం చేసిన మహోన్నత నేత బాబు జగజీవన్ రాం అని కొనియాడారు. రాజనీతి శాస్త్రంలో పీహెచ్ డి చేసిన బాబు జగజీవన్ రామ్ స్టూడెంట్ గా ఉన్నప్పుడే విద్యార్థుల సమస్యలపై పోరాటం నడిపారని వారు తెలిపారు. ఒకవైపు పోరాటాలు చేస్తూనే స్వసంత్రం పోరాటంలో కూడా గాంధీ నాయకత్వన పాల్గొని పెద్ద ఎత్తున పోరాడిన వ్యక్తి బాబు జగజీవన్ రామ్ అన్నారు .

# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి – హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత – పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హ్యెపర్ థ్కైరాయిడిజం అన్ని రకాల హైపర్ థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హ్యెపోథ్కైరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళ మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.





## ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



## టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్దకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.

## వర్షాకాలంలో మొక్కజొన్నతో ఆరోగ్యానికి మేలు

ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. వర్షాకాలంలో వేడివేడిగా మొక్కజొన్నను (%ఎముశ్రీస్త్రఎ ాఋుఎెఎ%) ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. కార్న్‌ను ఉడకబెట్టి లేదా మంటపై వేడి చేసి తినడం ఈ సీజన్‌లో అన్ని చోట్లా చూస్తుంటాం. %వర్షాకాలంలో ఎంతో టేస్టీగా ఉండటమే కాదు మొక్కజొన్నలో అత్యవసర పోషకాలు మెండుగా ఉన్నాయన్నది నిపుణుల మాట. వర్షాకాలంలోనే పండించే మొక్కజొన్న స్థానికంగా లభ్యమవడం ఈ సీజన్‌లో శరీరాన్ని వేడిగా ఉంచడంలో కూడా తోడ్పడుతుంది. మొక్కజొన్నను ప్రిపేర్ చేయడం కూడా ఎంతో ఈజీ. ఈ టేస్టీ డిష్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ, మెగ్నీషియం వంటి అత్యవసర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉండటంతో పాటు కడుపు నిండిన భావన కలిగించే కార్న్ అన్నింటికంటే మెరుగైన స్నాక్‌గా ఈ సీజన్‌లో ఎంపిక చేసుకోవచ్చు.




## యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... -యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. -అజీర్తి, మలబద్దకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు.ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చట. అదెలాగో చూద్దాం.. చాలా మందిలో హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. జన్యుపరమైన కారణాలు లేక ఒత్తిడి లాంటి ఇతర కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. అలసట, ఆందోళన, సంతానలేమి, అధిక బరువు లాంటివి హార్మోనల్ ఇంబ్యాలెన్స్ లక్షణాలు. వీటన్నింటినీ దూరం చేసేందుకు ఇలాచీ టీ బాగా ఉపయోగపడుతుంది.

## ఎడిటోరియల్

# కొత్త వక్ఫ్ బిల్లు సమస్యలు తెస్తుందా?

చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయకపోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు తులనాత్మక విధానాన్ని అనుసరించక తప్పదు. విభజన ఎజెండాకు బదులు ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించాలి. శాసనసభ యాధృచ్ఛికంగా ఒక సమయంలో ఒకవైపు మరోసందర్భంలో మరోవైపు లోలకాన్ని కదిలించలేదు. అటువంటి విధానం ముఖ్యంగా అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మంచిది కాదు. అయితే దురదృష్టవశాత్తు ఇలాంటి పరిణామాలే దేశంలో తరచుగా జరుగుతుంటాయి. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందింది.రాజ్యసభలో గురువారం అర్ధరాత్రి దాటే వరకు విస్తృత చర్చ జరిగింది.బిల్లుకు అనుకూలంగా 129 మంది. వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. అయితే ఈ కొత్త బిల్లు కొత్తగా సమస్యలను సృష్టిస్తుందా లేక పరిష్కరిస్తుందా? అన్నదే చర్చ. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించి మొట్టమొదటి సమగ్రమైన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడింది. ఈ ఆస్తుల నిర్వహణ విషయంలో లౌకిక రాజ్యం పాత్ర పరిమితం.అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించి పోయి పాక్షిక న్యాయ అధికారాల అంటే ఒక విధంగా న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదుదారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంటోంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు, ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగిస్తోంది.తప్పనిసరిగా దీన్ని మార్చవలసిన అవసరం ఉంది. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఈ వెసులుబాటుకు వ్యతిరేకంగా ఎవరైనా తమ వ్యాజ్యాలను 90 రోజుల్లో హైకోర్టుకు దాఖలు చేయవలసి ఉంటుంది. ఇది స్వాగతించదగిన పరిణామం. ఈ పొరపాట్లను సవరించడం, అనేక సమస్యలను పరిష్కరించడం అనే ముసుగులో ఎన్‌డిఎ ప్రభుత్వం ఇంతవరకు పరిష్కరించిన చట్టపరమైన నిబంధనలను, రాజ్యాంగాన్ని విస్మరించి వక్ఫ్ సవరణ బిల్లు 2025ను తెరపైకి తీసుకు వచ్చింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు.ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా విశేషమైన మనవిపై సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్ధవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. అలాగే దీని స్వరూపాన్ని పరిశీలిస్తే ఈ సవరణ బిల్లు రాజ్యాంగం లోని ఆర్టికల్ 26(సి), (డి)ని ఉల్లంఘించింది. ఫలితంగా ప్రతి మతాధిపత్య సంస్థ చర, స్థిర ఆస్తులను తమ స్వంతమని స్వాధీనం చేసుకోవచ్చు. చట్టప్రకారం వాటిని అజమాయిషీ చేయవచ్చు. దీనివల్ల దేశంలో మతపరమైన మైనారిటీని నిర్వహించడంలో అవాంఛనీయ ప్రమేయానికి వీలవుతుంది. వక్ఫ్ ఆస్తిని దానం చేయడంలో హక్కు పరిమితమవుతుంది. ఐదేళ్ల పాటు ఇస్లాం ఆచరించే వ్యక్తులు తమ ఆస్తిని వక్ఫ్‌కు దానం చేయాలనుకుంటే హక్కులు పరిమితం అవుతాయి. దీనివల్ల ట్రిబ్యునల్‌కు బదులు వక్ఫ్‌ఆస్తి స్వభావాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వ అధికారికి దక్కుతుంది. పౌర చట్టం ప్రకారం ఈ వివాదాల పరిష్కారం కావాలే తప్ప అధికార యంత్రాంగ చట్టం ప్రకారం సాధ్యం కాదు.ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. కొత్త బిల్లు వల్ల ముస్లిం వక్ఫ్ ఆస్తులపై కూడా వివాదాలు పెరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రార్థనా స్థలాల చట్టం 1991 ని కూడా ధిక్కరించి వ్యాజ్యాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వక్ఫ్ సవరణ బిల్లు అమలులోకి వస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో అన్న న్యాయపరమైన భయం ముస్లింల్లో వెంటాడుతోంది. ఇంతవరకు వక్ఫ్ పరిధిలో ఉన్న ఆస్తులపై హక్కులు కొత్త బిల్లువల్ల హరించబడతాయని ఆందోళన చెందుతున్నారు. మిశ్రమ స్పందనలతో కూడిన ఈ కొత్త వక్ఫ్‌బిల్లుపై కోర్టులో కూడా ప్రశ్నించే పరిస్థితి ఉంది. దీనివల్ల పాలక వ్యవస్థ ప్రయోజనం నెరవేరవచ్చు కానీ అనుకున్న దానికన్నా ఎక్కువగా వివాదాలను పరిష్కరించాల్సిన అగత్యం ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సమిష్టి డిమాండ్ తగ్గిపోతోంది



సాధారణంగా సమష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్ట కాలంలో వస్తువులు, సేవలకు మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించబడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగా వర్ణిస్తారు. ప్రపంచ సమష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి వి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయ సంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీ రేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినత్వం, కొవిడ్ మహమ్మారి పరిణామాలు, లాజిస్టిక్స్ సవాళ్లు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి.సమష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూల దేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచ వృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది, ఇది చారిత్రక (2000-19) సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం, బ్రెజిల్ వరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి.అనేక ఇతర ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడా తగ్గుతున్న మొత్తం డిమాండ్ (%రూస్త్రస్త్రతీవస్త్రభ్వ ఐవమ్ఖిఅఽ%) ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలోమొత్తం డిమాండ్‌లో తగ్గుదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏదేశమైనా దేశీయ వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో భిన్న పరిణామాలను కలిగిస్తుంది. ఆర్థిక మాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ప్రభావం, నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) వంటి విస్తృత ఆర్థిక పరిణామాల కారణంగా భారతదేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది.ఈ ప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యం వరకు వివిధ రంగాలలో అలలు రేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినపుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6%. ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితం చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కోవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి.ప్రభుత్వ సంస్కరణలు వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి), మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారత దేశంలో ప్రైవేట్ వినియోగం స్థూల దేశీయోత్పత్తిలో 64.8% వాటాను కలిగి ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారతదేశం గణనీయమైన కోలుకుంది. అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10% దోహదపడుతుంది.వచ్చే దశాబ్దంలో దాదాపు 9- 10% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది, 2032 నాటికి దాదాపు %వి%2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారతదేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది.సాంకేతికత, ఇ- కామర్స్, తయారీ వంటి రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రవాహాలు బలంగా ఉన్నాయి. 2024లో, ఏప్రిల్- డిసెంబర్ కాలంలో భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) 27% పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర ఎఫ్‌డిఐ తగ్గింది. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది, ఇది స్థూల దేశీయోత్పత్తి లో 19.4%.ఈ భాగాలలో ఏదైనా తగ్గుదల సమిష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది.మెరుగుపరచడానికి చర్యలు ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణ వ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు వారి బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ గతంలో ప్రతికూల వడ్డీ రేట్లతో ప్రయోగాలు చేశాయి. ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు ఆర్థిక విధానాన్ని ఉపయోగించవచ్చు.చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్, 2021 అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్లు వంటి పెద్ద-స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మొత్తం డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో ఆర్థిక ఉద్దీపన ప్రకటించాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో అమెరికా నిరుద్యోగ బీమా ప్రయోజనాలు, అలాగే స్పెయిన్, ఫిన్లాండ్ వంటి దేశాలలో యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ (యుబిఐ) చర్చలు ఇందుకు ఉదాహరణలు. ఇటీవల, చైనా భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మొత్తం డిమాండ్‌ను పెంచడానికి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడానికి ఒక ఉదాహరణ.

# గతం మరచి.. నేతల 'భూ'చిందులు




ప్రభుత్వ భూములు అంటే ప్రజల ఆస్తి. ప్రజలే ఎన్నుకునే రాజకీయ పార్టీలు అధికారంలో తాముండే ఐదు సంవత్సరాలు ఆ భూములు తమ సొంతం అని భావిస్తే పప్పులో కాలేసినట్టే. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగుతున్న హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం భూముల వివాదం సుప్రీం కోర్టు కల్పించుకొని ఆగ్రహించిన కారణంగా తాత్కాలికంగా వాయిదాపడింది. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వానికి సంబంధించిన భూభాగాన్ని స్వాధీనం చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని లేదా ప్రయత్నించిన పద్ధతిని సుప్రీం కోర్టు ఆక్షేపించింది. ఈ నెల 16 వరకు కేసు వాయిదా పడింది. రాష్ట్ర ప్రభుత్వం తన వాదన వినిపించవలసి ఉంది. అయినా విశ్వవిద్యాలయాలకు ఇచ్చిన భూములను ప్రభుత్వాలు తిరిగి తీసుకుని వేరేవాళ్లకు ఇవ్వడం, అక్రమంగా కబ్జాలకు గురికావడం ఇవాళ తెలంగాణలో కొత్తగా జరుగుతున్న వ్యవహారం ఏమీ కాదు. గతంలో ఉస్మానియా యూనివర్శిటీ, ఓపెన్ యూనివర్శిటీ భూములకు ఇలా రెక్కలు వచ్చిన విషయం తెలిసిందే. సుప్రీం కోర్టు హెచ్ సియు భూమి విషయంలో విచారణ చేస్తున్న సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంలో ముగ్గురు మంత్రులతో ఒక కమిటీ వేసింది. ఈ కమిటీలోని ఇద్దరు మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మల్లు భట్టి విక్రమార్క ఇదే విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు. భూమిని స్వాధీనం చేసుకోవాలనుకుంటున్న ప్రభుత్వంలో ఈ పూర్వ విద్యార్థులు ఇద్దరూ భాగస్వాములుగా ఉంటే ప్రస్తుత విద్యార్థులు మాత్రం దానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారు.'ఈ మంత్రుల కమిటీ విశ్వవిద్యాలయం విద్యార్థులు, ప్రజా సంఘాలు తదితరులతో చర్చిస్తుందని ప్రభుత్వ ఉత్తర్వులు పేర్కొన్నాయి. ఈ పని భూముల స్వాధీన కార్యక్రమం మొదలుపెట్టడానికి ముందు చేసి ఉంటే రాష్ట్ర ప్రభుత్వంమీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద విమర్శలు వచ్చి ఉండేవి కాదు. హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలో భూములను స్వాధీనం చేసుకునే కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్న వారిలో విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, రాజకీయపక్షాలవారూ ఉన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలు ఏమి ఉండవు. సరే, పర్యావరణవేత్తల దగ్గరికి వచ్చేసరికి కొన్ని సందర్భాలలో వీరు ప్రవర్తించే తీరు విచిత్రంగా ఉంటుంది. ఈ పర్యావరణ ఉద్యమకారులు రెండు రకాలుగా ఉంటారు అన్నారు డాక్టర్ బాలగోపాల్ ఒక సందర్భంలో. పర్యావరణాన్ని ప్రజలకోసం కాపాడాలనుకునేవారు, పర్యావరణాన్ని ప్రజలనుండి కాపాడాలనుకునేవారు ఈ రెండు రకాలు. ప్రజలకోసమే కాపాడాలనుకున్న పర్యావరణాన్ని తెలిసో తెలియకో ధ్వంసం చేసే చర్యల గురించి ప్రజలకు హితం చెప్పవలసిన అవసరం రావచ్చు. అది వేరే సంగతి కానీ, పర్యావరణాన్ని ప్రజలకోసం కాక ప్రజలనుండి కాపాడాలనుకునేవారికి ప్రజలు వట్టి న్యూసెన్స్‌గా మాత్రమే కనిపిస్తారు అంటారు డాక్టర్ బాలగోపాల్.పర్యావరణవేత్తల విషయం అలా పెడితే ఇక మూడో రకం రాజకీయ పక్షాలు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలోని కొంత భూభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనుకుంటున్న వ్యవహారంలో తాజాగా ప్రతిపక్షంలో కూర్చున్న, దశాబ్ద కాలం అధికారం చలాయించిన భారత రాష్ట్ర సమితి గురించి మాట్లాడుకోవాలి. అలాగే ఈ వ్యవహారాన్ని ఢిల్లీ దాకా తీసుకుపోయి జాతీయ సమస్యగా సృష్టించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన భారతీయ జనతా పార్టీని గురించి కూడా మాట్లాడుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న ప్రాంతీయశక్తిగా భారత రాష్ట్ర సమితి తాను అధికారంలో ఉండగా చేసిన పనులన్నిటినీ మర్చిపోయి మాట్లాడుతున్నది. రాజకీయ పార్టీలన్నిటికీ అలవాటేనేమో తాము అధికారంలో ఉన్నప్పుడు ఒక రకంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో రకంగా వ్యవహరించడం. 2014 జూన్‌లో అధికారంలోకి వచ్చిన కొద్ది మాసాలకే 2015 ఏప్రిల్‌లో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించి, తాము తలపెట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు అవసరమైన నిధులు సమకూర్చుకునేందుకు ఎటువంటి వివాదాలు లేని ప్రభుత్వ భూములను రాష్ట్రమంతటా గుర్తించాలని, ఎన్ని భూములు ఉన్నాయో తమకు లెక్క చెప్పాలని ఒక ఫర్మాన జారీ చేశారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్టు కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించి ఏలినవారికి నివేదిక అందజేశారు. ఆ తర్వాత కాలంలో అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1743 చోట్ల 12,500 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మి రూ. 14,500 కోట్ల నిధులు సేకరించాలని ఆలోచిస్తున్నదని, అందులో హైదరాబాద్‌లోనే 363 చోట్ల 417 ఎకరాల భూమి ఉందని ఒక ప్రముఖ దినపత్రిక 2017లోనే ప్రత్యేక వార్త ప్రచురించింది.హైదరాబాద్‌లో గుర్తించిన 417 ఎకరాల భూమిలో అత్యధిక భాగం ఆ తర్వాత తాను అధికారంలో ఉన్న కాలంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్మేసింది. ఇక్కడ భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకుల్లో ఒకరు, మాజీ మంత్రి కెటి రామారావు ప్రస్తుత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూవివాదం మీద స్పందిస్తూ చేసిన వ్యాఖ్యను గుర్తు చేసుకోవాలి. ఆ భూములు ఎవరూ కొనొద్దని, కొన్నా తమ ప్రభుత్వం రాగానే దాన్ని స్వాధీనం చేసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తుందా లేదా అనేది ఇంకో నాలుగేళ్ల తరువాత ప్రజలు నిర్ణయిస్తారు. కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీ కెటి రామారావు గారి మాటల్ని ఆదర్శంగా తీసుకుని ఆయన పార్టీ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో అమ్మిన భూములను తిరిగి వాపస్ తీసుకునేందుకు ప్రయత్నం మొదలుపెడితే ఏం జరుగుతుంది?

ప్రజల అవసరాల కోసం కాకుండా ఏ ప్రభుత్వం భూములు అమ్మినా సరే దాన్ని నిలువరించవలసిందే.అందుకోసం జరిగే ప్రజా ఉద్యమాలను తప్పుపట్టవలసిన అవసరం లేదు. ఎందుకంటే ప్రజలకు రాజకీయ ప్రయోజనాలో, స్వార్థ ప్రయోజనాలో ఉండవు. కానీ కొన్ని సందర్భాలలో వీరి వెనకాల రాజకీయపక్షాలు చేరి ప్రజాభిప్రాయాన్ని, ప్రజాగ్రహాన్ని తమకు అనుకూలంగా వాడుకుని రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తుంటాయి. దానినుండి హెచ్ సియు విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండడం మంచిది.ఇక భారతీయ జనతా పార్టీ విషయానికి వద్దాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కూటమిగా ఏర్పడినట్టే 1999 నుంచి 2004 వరకు తమకు మిత్రపక్షంగా ఉండిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నకాలంలో ఇదే హెచ్‌సియు భూముల విషయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన వ్యవహారాన్ని బిజెపి నాయకులు కావాలనే మర్చిపోయినట్టున్నారు. తమ మిత్రుడిగా ఉండగానే ఆయన హెచ్‌సియులోని ఈ 400 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు తెగనమ్మిన వ్యవహారంలో ఆ తర్వాత జరిగిన రగడ అందరికీ తెలిసిందే. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఆ భూముల అమ్మకాన్ని రద్దు చేసింది. అది మరిచిపోయి, భూమి పుట్టిన తర్వాతి ఇదేదో మొదటిసారిగా ప్రస్తుతం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమే ప్రభుత్వ భూములు అమ్మేస్తున్నారని ఢిల్లీ వీధుల్లో గొంతు చించుకుంటున్న బిజెపి నాయకులు ఒకసారి చంద్రబాబు నాయుడు చేసిన నిర్వాకాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచిది.ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వద్దాం. 2023లో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూముల దురాక్రమణకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం ప్రారంభించినందుకు అభినందనలు అందుకున్నారు. అలాగే మూసీ ప్రక్షాళనకు నడుంకట్టి మరింత మెప్పు పొందారు. ఇప్పుడు కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలోని ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకోవాలనుకున్నప్పుడు అది ప్రజల ఆస్తి కాబట్టి దాన్ని కాపాడాలనే ఉద్దేశం ఉన్నప్పుడు ఆ కమిటీ ఏదో ముందే వేసి అన్నివర్గాలతో మాట్లాడిన తర్వాత ఈ పనికి పూనుకొని ఉంటే ఆయన ప్రతిష్ఠ మూడింతలు పెరిగి ఉండేది. ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలిస్తే సరిపోదు, అలా ఉన్నామని ప్రదర్శించుకోవాల్సిన అవసరం కూడా కొన్ని సందర్భాలలో ఉంటుంది. అది మన ఏలికలు మర్చిపోతూ ఉంటారు. ఇక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఉన్న భూభాగం విషయానికొద్దాం. 1974లో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగాఉన్న కాలంలో ఆరు సూత్రాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన ఈ యూనివర్శిటీకి 2300కు పైగా ఎకరాల భూమిని కేటాయించారు. ఇందులో ఎక్కువ భాగం అటవీ సంపద ఉన్నది. దీన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు చేస్తున్న ఉద్యమాన్ని అభినందించాల్సిందే. వాళ్ల చదువు సాగినంత కాలమే అక్కడ ఉంటారు. ఆ తర్వాత జీవనోపాధి వెతుక్కుంటూ వెళ్లిపోతారు. వాళ్లకి అక్కడి భూముల విషయంలో స్వప్రయోజనాలు ఏవీ ఉండవు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విధంగా కాకుండా అందులోని ప్రభుత్వ భూమిని గుర్తించి అటవీ సంపదకు ఎటువంటి హాని కలగని విధంగా అందరినీ మెప్పించి ప్రజాప్రయోజనాలకు ఉపయోగిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదు. ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రభుత్వ భూములు అశేష ప్రజానీకపు అవసరాలకు ఉపయోగపడాలి. అంతేతప్ప, రాజకీయపక్షాలు అధికారంలోకి రావడానికి ఎన్నికల సమయంలో ఇచ్చే హామీల అమలుకోసం ప్రభుత్వ భూములను తెగనమ్మి ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి ప్రయత్నించడం ఎప్పుడూ, ఎక్కడా సమర్థనీయం కాదు.

# చెన్నైలో చెన్నైపై ఢిల్లీ విజయం





ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ గెలుపు ధమాకా కొనసాగుతున్నది. గత సీజన్లకు భిన్నంగా నిలకడ ప్రదర్శిస్తూ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతున్నది. చెన్నై సూపర్‌కింగ్స్‌ను వారి సొంత ఇలాఖాలో మట్టికరిపించిన ఢిల్లీ హ్యాట్రిక్ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. తద్వారా 15 ఏండ్ల తర్వాత చెన్నైలో చెన్నైని ఢిల్లీ ఓడించి తమ సుదీర్ఘ కలను సాకారం చేసుకుంది. కేఎల్ రాహుల్, ఇషాన్ పోరెల్ విజృంభణతో పోరాడే స్కోరు అందుకున్న ఢిల్లీ..చెన్నైని కట్టడి చేయడంలో సఫలమైంది. భారీ ఆశల మధ్య బరిలోకి దిగిన ధోనీ..మరోమారు అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాడు.చెన్నై: ఢిల్లీ క్యాపిటల్స్ సుదీర్ఘ కల సాకారమైంది. ఏండ్లుగా కొరకరాని కొయ్యగా మారిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఎట్టకేలకు ఢిల్లీ చెక్ పెట్టింది. శనివారం చెపాక్‌లో జరిగిన పోరులో ఢిల్లీ 25 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. 2010 తర్వాత చెపాక్‌లో చెన్నైపై ఢిల్లీకి ఇదే తొలి విజయం కావడం విశేషం. తొలుత కేఎల్ రాహుల్(51 బంతుల్లో 77, 6ఫోర్లు, 3సిక్సలు) సాధికారిక ఇన్నింగ్స్‌కు తోడు ఇషాన్ పోరెల్(33) ఇన్నింగ్స్‌తో ఢిల్లీ 20 ఓవర్లలో 183/6 స్కోరు చేసింది. ఖలీల్ అహ్మద్(2/25) రెండు వికెట్లు తీశాడు. లక్ష్యఛేదనకు దిగిన చెన్నై 20 ఓవర్లలో 158/5 స్కోరు చేసింది. టాపార్డర్ ఘోరంగా విఫలం కాగా, విజయ్ శంకర్(54 బంతుల్లో 69 నాటౌట్, 5ఫోర్లు, సిక్స్) అజేయ అర్ధసెంచరీతో పోరాడినా లాభం లేకపోయింది. ఆఖర్లో ధోనీ(26 బంతుల్లో 30 నాటౌట్, ఫోర్, సిక్స్) మెరుపులు మెరిపించడంలో విఫలమయ్యాడు. విప్రాజ్ నిగమ్(2/27) రెండు వికెట్లు తీశాడు. రాహుల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈ సీజన్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో గెలిచిన ఢిల్లీ అజేయంగా దూసుకెళుతున్నది.









రాహుల్ రాణించగా:ఢిల్లీకి ఆదిలోనే ఓపెనర్ జేక్ ఫ్రేజర్(0) రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. ఖలీల్ అహ్మద్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ ఆఖరి బంతికి ఫ్రేజర్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత ఇన్నింగ్స్ బాధ్యతను రాహుల్, పోరెల్ పంచుకున్నారు. మంచి ఫామ్‌మీదున్న రాహుల్..చెన్నై బౌలింగ్ దీటుగా తిప్పికొడుతూ అద్భుతమైన షాట్లతో అలరించాడు. ఇన్నింగ్స్ గాడిలో పడుతుందన్న తరుణంలో పోరెల్‌ను జడేజా ఔట్ చేయడంతో రెండో వికెట్‌కు 54 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆఖర్లో స్టబ్స్(12 బంతుల్లో 24 నాటౌట్, 2ఫోర్లు, సిక్స్) విజృంభణతో ఢిల్లీ మెరుగైన స్కోరు అందుకుంది.

చెన్నై పడుతూ లేస్తూ:లక్ష్యఛేదనలో చెన్నై ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. టాప్-3 బ్యాటర్లు రవీంద్ర(3), కాన్వే(13), కెప్టెన్ రుతురాజ్(5) ఘోరంగా విఫలమయ్యారు. దీంతో 41 పరుగులకే చెన్నై 3 కీలక వికెట్లు కోల్పోయింది. మిడిలార్డర్‌లో శంక ర్ ఒంటరిపోరాటం చేసినా లాభం లేకపోయిం ది. ధోనీ మెరుపులు మెరిపించలేకపోయాడు.

చెన్నై సూపర్‌కింగ్స్ దిగ్గజ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీ తల్లిదండ్రులు తొలిసారి ఐపీఎల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు. శనివారం ఢిల్లీతో చెపాక్‌లో జరిగిన పోరుకు దేవికాదేవి, పాన్‌సింగ్ హాజరయ్యారు. వీరితో పాటు ధోనీ భార్య సాక్షి, కూతురు జివా కూడా స్టాండ్స్‌లో కనిపించారు. తల్లిదండ్రులు మ్యాచ్‌కు రావడంపై ధోనీ రిటైర్మెంట్‌పై మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. ఐపీఎల్‌కు ఇక వీడ్కోలు పలికేందుకు ధోనీ సిద్ధమయ్యాడంటూ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

సంక్షిప్త స్కోర్లు:
ఢిల్లీ: 20 ఓవర్లలో 183/6(రాహుల్ 77, పోరెల్ 33, ఖలీల్ 2/25, జడేజా 1/19),
చెన్నై: 20 ఓవర్లలో 158/5(శంకర్ 69 నాటౌట్, ధోనీ 30 నాటౌట్, నిగామ్ 2/27, స్టార్క్




## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 6 | 1.25 |
| బెంగళూరు | 3 | 2 | 1 | 4 | 1.14 |
| గుజరాత్ | 3 | 2 | 1 | 4 | 0.80 |
| పంజాబ్ | 3 | 2 | 1 | 4 | 0.07 |
| కోల్‌కతా | 4 | 2 | 2 | 4 | 0.07 |
| లక్నో | 4 | 2 | 2 | 4 | 0.04 |
| రాజస్థాన్ | 4 | 2 | 2 | 4 | -0.18 |
| ముంబై | 4 | 1 | 3 | 2 | 0.10 |
| చెన్నై | 4 | 1 | 3 | 2 | -0.89 |
| హైదరాబాద్ | 4 | 1 | 3 | 2 | -1.61 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# ఐశ్వర్యారాయ్ అందంపై నెటిజనుల ఎటాక్



ప్రజలకు అందాన్ని విమర్శించడం చాలా సులువు. విద్యావంతులు వివేకవంతులు కూడా ఈ ఉచ్చులో పడతారు. ఇప్పుడు మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్ వంతు. ఐష్ అందం ఇప్పుడు క్రిటిక్స్ రాడార్ లోకి వచ్చింది. ఆమె అందంగా కనిపించడం కోసం ఫోటోషాప్ చేయించిన ఫోటోలను షేర్ చేసింది అంటూ ఒక వర్గంలో చర్చ సాగుతోంది. ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఇటీవల పారిస్ ఫ్యాషన్ వీక్‌లో ర్యాంప్ వాక్ చేసారు. అక్కడ తన లుక్ పై మిశ్రమ స్పందనలు దక్కాయి. ఐష్ ఎంపికలను పలువురు తప్పు పట్టారు. దుస్తులు, లుక్ పరంగా ట్రోలింగ్ ని ఎదుర్కొంది. రూపం పూర్తిగా మారిపోయిందని, బరువు బాగా పెరిగిందని కామెంట్లు చేసారు. కారణాలు ఏవైనా కానీ.. అవన్నీ ఫోటోషాప్ చేసిన ఫోటోలు అంటూ విమర్శిస్తున్నారు. ఇన్ స్టాలో ఐష్ నిరంతరం తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఐశ్వర్యారాయ్ షేర్ చేస్తున్నారు. దాదాపు కోటి 30లక్షల మంది ఫాలోవర్లతో ఇన్ స్టాలో టాప్ పొజిషన్ లో ఉన్న ఐష్ కి సంబంధించిన ప్రతిదీ క్షణాల్లో వైరల్ అయిపోతోంది. తాజాగా మాజీ ప్రపంచ సుందరి షేర్ చేసిన ఫోటోషూట్ పై క్షణాల్లో ట్రోలింగ్ వైరల్ అయింది. బ్లాక్ డ్రెస్ లో ఐష్ ఎంతో అందంగా కనిపించినా ట్రోలర్స్ మాత్రం వదిలిపెట్టలేదు. అవి ఫోటోషాప్ చేసిన మార్ఫ్ డ్ ఫోటోలు అని కొందరు అనుమానిస్తున్నారు. శ్వర్య మూడు హార్ట్ ఎమోజీలతో పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చింది. కానీ ఈ ఫోటోలు నెటిజన్‌లకు అంత బాగా నచ్చలేదు. చూడటానికి బొమ్మలా ఉంది. ఇది ఐష్ ముఖం కాదు.. అని ఒకరు వ్యాఖ్యానించారు. అయితే ఒక నెటిజన్.. వయస్సుతో పాటు బరువు పెరగడాన్ని ప్రజలు ఎందుకు అంగీకరించరు? నా ఉద్దేశ్యం ఇంత చదువుకున్న స్త్రీ కూడా (అందం అనే వర్ణన)లో పడుతుందని అనుకోను! .. అని ఒకరు వ్యాఖ్యానించారు. ఈ ఫోటోషూట్ చాలా ఫోటోషాప్ చేసినది.. అని ఒకరు వ్యాఖ్యానించారు. కొంచెం అసురక్షితంగా ఉండవచ్చని నేను అర్థం చేసుకున్నాను.. కానీ వయస్సు పెరిగేకొద్దీ ప్రతి ఒక్కరి శరీరం మారుతుంది. యూత్ ని కాదనుకుని ఐష్ వైపు చూస్తారని నేను అనుకోను అని ఒకరు వ్యాఖ్యానించారు. అయితే ఐశ్వర్యారాయ్ భర్త, నటుడు అభిషేక్ బచ్చన్ .. ఏస్ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా రెడ్ హార్ట్ ఎమోజీలను పోస్ట్ చేయడం కొంత ఊరట. హాలీవుడ్ స్టార్లతో ర్యాంప్ వాక్: ప్యారిస్ ఫ్యాషన్ వీక్ వేదిక వద్ద ఐశ్వర్యరాయ్ అంతర్జాతీయ మోడల్ టాప్ హాలీవుడ్ సెలబ్రిటీ కెండల్ జెన్నర్, చైనీస్ నటుడు గాంగ్ జున్ .. ప్రశంసలు పొందిన బ్రిటిష్ నటి హెలెన్ మిర్రెన్‌లతో కలిసి పారిస్ ఫ్యాషన్ వీక్‌లో ర్యాంప్‌పై నడిచింది. ఈఫిల్ టవర్ సమీపంలోని రన్‌వేపై ఈ నడక కొనసాగింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. చివరిసారిగా మణిరత్నం దర్శకత్వం వహించిన 2023 తమిళ హిస్టారికల్ యాక్షన్ డ్రామా చిత్రం పొన్నియిన్. ఈ సినిమాలో ఐశ్వర్యారాయ్ మునుపటి ఛామ్ తో ఎంతో అందంగా కనిపించింది.

## సాయి పల్లవి పెళ్లి వార్తలపై

# ఇది అసలు సంగతి



సాయి పల్లవి, దర్శకుడు రాజ్ కుమార్ పెరియాస్వామి పెళ్లి చేసుకున్నారు అని, ఇదే సాక్ష్యం అన్నట్లుగా దండలు వేసుకుని ఉన్న ఫోటోలను చాలా మంది షేర్ చేస్తున్నారు. సాయి పల్లవి ఈ మధ్య కాలంలో సినిమాలు కాస్త తగ్గించింది. పెళ్లి చేసుకోవడం కోసమే సాయి పల్లవి సినిమాలను తగ్గించి ఉంటుందేమో అంటూ కొందరు మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన పెళ్లి వార్తలు పూర్తిగా అవాస్తవం. ఒక సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా తమిళ్ సాంప్రదాయం ప్రకారం యూనిట్ సభ్యులు అంతా కూడా మెడలో దండలు వేసుకుని పూజ లో పాల్గొన్నారు. సాయి పల్లవి మరియు దర్శకుడు రాజ్ కుమార్ వరకు క్రాప్ చేసి చాలా మంది ఇద్దరి పెళ్లి అంటూ ప్రచారం చేస్తున్నారు. మసక మసక చీకటిలో మల్లె తోట వెనకాల..! శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుంది. ఆ సినిమా పూజా కార్యక్రమం సందర్భంగా మెడలో ఉన్న దండలతో కనిపించడంతో పెళ్లి వార్తలు మొదలు అయ్యాయి. సాయి పల్లవి తో విరాట పర్వం సినిమాను రూపొందించిన వేణు ఉడుగుల అసలు విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. ఇన్నాళ్లు బ్రేక్ తీసుకున్న సాయి పల్లవి మెల్ల మెల్లగా స్పీడ్ పెంచింది. తెలుగు లో చాలా కాలం తర్వాత నాగ చైతన్య హీరోగా అల్లు అరవింద్ నిర్మిస్తున్న సినిమా లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికారికంగా ఈ సినిమా ప్రకటన వచ్చింది. హీరోయిన్ గా ఇంత బిజీగా ఉన్న సమయంలో సాయి పల్లవి పెళ్లి చేసుకోవడం అనేది పూర్తిగా అవాస్తవం అని తెలిసినా కూడా జనాలు మాత్రం ఫోటోలు చూడగానే ఏదో ఉంది అన్నట్లుగా నమ్ముతున్నారు.

# వామ్మో రెబలోడి రచ్చ ఈ రేంజ్ లోనా..

వామ్మో రెబలోడి రచ్చ ఈ రేంజ్ లోనా..? కల్కి తర్వాత ప్రభాస్ చేస్తున్న సినిమాల లిస్ట్ చూస్తే రెబల్ ఫ్యాన్స్ కి మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. రెబల్ స్టార్ ప్రభాస్ తన పాన్ ఇండియా సినిమాలతో రచ్చ షురూ చేశాడు. ఎప్పుడైతే బాహుబలి రిలీజైందో అప్పటి నుంచి ప్రభాస్ నేషనల్ స్టార్ అయ్యాడు. అతను చేస్తున్న సినిమాలన్నీ పాన్ ఇండియా లెవెల్ లో భారీ బిజినెస్ చేస్తున్నాయి. లాస్ట్ ఇయర్ చివర్లో సలార్ 1, ఈ ఇయర్ కల్కి ఈ సినిమాలతో తన బాక్సాఫీస్ స్టామినాను మరోసారి ప్రూవ్ చేసుకున్నాడు ప్రభాస్. కల్కి తర్వాత ప్రభాస్ చేస్తున్న సినిమాల లిస్ట్ చూస్తే రెబల్ ఫ్యాన్స్ కి మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే.- మినీ స్కర్ట్ లో మురిపించిన కపూర్ బ్యూటీ! ప్రభాస్ ప్రస్తుతం మారుతి డైరెక్షన్ లో రాజా సాబ్ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాను ఏప్రిల్ లో రిలీజ్ చేసేలా షూటింగ్ షెడ్యూల్ పెట్టుకున్నాడు. దీనితో పాటే ఇప్పటికే హను రాఘవపుడితో చేస్తున్న ఫౌజి సినిమా సెట్స్ మీద ఉంది. ఈ సినిమా షూటింగ్ లో ప్రభాస్ జనవరి లో జాయిన్ అవుతాడని తెలుస్తుంది. ఇదే కాకుండా సందీప్ రెడ్డి డైరెక్షన్ లో స్పిరిట్ కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుంది. ఇవే కాకుండా నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ లో కల్కి 2, సలార్ 2 కూడా చేస్తాడని అంటున్నారు. ఇప్పటివరకు ప్రభాస్ కమిటైన సినిమాలు ఇవి కాగా మరో రెండు సినిమాలు కూడా అవి డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. అందులో ఒకటి ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ సినిమా ఉంటుందని టాక్. హనుమాన్ తో పాన్ ఇండియా డైరెక్టర్ గా సూపర్ హిట్ అందుకున్న ప్రశాంత్ వర్మ ప్రభాస్ కోసం కథ సిద్ధం చేసినట్టు తెలుస్తుంది.



# బ్లాక్ డ్రెస్‌లో పాయల్ పరువాల విందు..!



పాయల్ రాజ్ పూత్ కి పరిచయం అవసరం లేదు. ఆమె అందానికి ఎవరైనా ఫిదా కావాల్సిందే. ఆర్ఎక్స్ 100 సినిమాతో ఆమె టాలీవుడ్ లో కెరీర్ మొదలుపెట్టింది. ఆ సినిమాలో పాయల్ క్యారెక్టర్, అందానికి అందరూ ఫిదా అయిపోయారు. ఆ సినిమాలో ఆమె కొంచెం నెగిటివ్ షేడ్స్ లో నటించింది. మొదటి సినిమాకే, అలాంటి రోల్ చేయడం సాహసమనే చెప్పాలి. కాగా, పాయల్ సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. ముఖ్యంగా బోల్డ్ ఫోటో షూట్ చేయడంలో పాయల్ ఎప్పుడూ ముందుంటుంది. కానీ, తాజాగా మాత్రం బ్లాక్ కలర్ డ్రెస్ లో మోడ్రన్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్ లో పాయల్ చాలా అందంగా ఉంది. ఆ డ్రెస్ కి కరెక్ట్ గా సెట్ అయ్యేలా ముస్తాబైంది. ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. వ్యాక్సిన్ వార్ ట్రైలర్.. ఎలా ఉందంటే! అయితే, ఈ మధ్య పాయల్ తెరపై కనిపించి చాలా రోజులు అవుతోంది. ఈ క్రమంలో 'మంగళవారం' అనే సినిమాతో మన ముందుకు రావడానికి రెడీ అయ్యింది. ఈ మూవీ ట్రైలర్ కూడా ఇటీవల విడుదల చేయగా, విపరీతంగా ఆకట్టుకుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తో మళ్లీ హిట్ కొడతాననే నమ్మకంతో పాయల్ ఉంది. ఆర్ఎక్స్100 తో హిట్ కొట్టిన అజయ్ భూపతి, ఆ తర్వాత మహా సముద్రం సినిమా తీశారు. సిద్ధార్థ్, శర్వా లాంటి స్టార్స్ నటించిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో, ఈసారి అజయ్ రూట్ మార్చి, ఇంట్రస్టింగ్ కథతో మన ముందుకు రావడానికి రెడీ అయ్యారు. మరి ఈ మూవీతో పాయల్ మళ్లీ ఫామ్ లోకి వస్తుందో లేదో చూడాలి. ఇదిలా ఉండగా, ప్రస్తుతం పాయల్ చేతిలో రెండు, మూడు సినిమాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఓ వైపు మాయా పేటిక అనే సినిమా చేస్తోంది. ఈ మూవీ కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.